పత్రికా ప్రకటన

అక్టోబరు 14, 2021

బతుకమ్మ సంబురాలను, హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్, బేగంపేట్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం (అక్టోబరు 14) ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలు పాటలు పాడుతూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్, హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ శ్రీ ఎన్.వి.యస్. రెడ్డి మాట్లాడుతూ ప్రకృతికి నివాళులు అర్పించి స్త్రీలను గౌరవించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ పండుగ ఒక గర్వకారణం అని, సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న ఈ పండుగ అంతర్జాతీయస్థాయిలో గొప్ప ఖ్యాతినార్జించిందని ఆయన అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలు, అధికారులు తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

**ప్రధాన పౌరసంబంధాల అధికారి**
**హైదరాబాద్ మెట్రో రైలు**

## జతపరచినవి:

బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మేనేజింగ్ డైరక్టర్, హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్,శ్రీ ఎన్.వి.యస్. రెడ్డి, మహిళా ఉద్యోగులు, అధికారులకు సంబంధించిన ఫోటో మరియు వీడియోలను జతపరచడమైనది.



MD, HMRL Sri. NVS Reddy, officials and staff of Hyderabad Metro Rail taking part in Bathukamma Celebrations at Metro Rail Bhavan.